


VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 36 | సోమవారం 6 జూలై 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## రాష్ట్రంలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం











-మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిపిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్

-విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన గిరిజన ఆదివాసి సమ్మేళన సాంస్కృతిక సభకు భారీగా హాజరైన గిరిజనులు

-హాజరైన వివిధ గిరిజన సంఘాల నేతలు ప్రముఖులు

-గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో అలరించిన ఆదివాసీల నృత్య ప్రదర్శన

విజయవాడ జులై 5 వార్త సాక్ష్యం

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ మహానగరంలో గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన గిరిజన ఆదివాసి సమ్మేళన సభ ఏర్పాటు సందర్భంగా నిర్వహిం చిన కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సమాజానికి విశిష్టమైన సంస్కతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉన్నాయన్నారు. ఆధునికత పేరుతో వాటిని విస్మరించకుండా, యువత వాటిని గర్వంగా కాపాడుకోవాలని సూచించారు. గిరిజన సంస్కృతే మనగుర్తింపు అని, దాన్ని పరిరక్షిం చుకోవడం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమ వుతుందని పేర్కొన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు ఇప్పటివరకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక ఎంతోమంది జీవిస్తున్నారు. వారిని ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకొని సంక్షేమ పథకాలకు అర్హతగా గుర్తించాలన్నారు. మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన జాతి అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలో గిరిజనుల తరఫున ప్రాతినిధ్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంఘటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 నీ పునరుద్ధరించాలి. 1/70 యాక్ట్ గిరిజనుల భూములు ఇతర వ్యక్తులకు అందకుండా నిరోధించాలి ఆ భూములు గిరిజనులకి చందేలా చూడాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. గిరిజన ప్రాంతాల్లో, తండాల్లో, గూడాల్లో ఎస్టీ కాలనీలో పర్యటించి మౌలిక సదుపాయాలు కల్పించి వారి అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను, సంక్షేమ చట్టాలను కచ్చితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి. గిరిజనులకు కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అనంతరం గిరిజన ఆదివాసీల నృత్య ప్రదర్శనలతో అందర్నీ ఆకట్టుకునే లా చేశారు బంజారా సంప్రదాయ వైభవాన్ని చాటి చెప్పారు. సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, హను మంతు నాయక్, మల్లు స్వామి , ప్రకాశం జిల్లా అధ్య క్షుడు సైదానాయక్, కృష్ణాజిల్లా అధ్యక్షుడు సమీర్ నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు విష్ణు నాయక్, గుంటూరు జిల్లా ఆంజ నాయక్, పేరం సత్యం, ధర్మ కుమార్, దుర్గా నాయక్, పార్వతి బాయి, లక్ష్మణ నాయక్, కృష్ణా నాయక్, చంద్ర నాయక్, పాండు నాయక్ కాకినాడ మధు కుమార్, వరహాలు, కళాకారుడు భిక్షు నాయక్ వారి బృందం, సభకు వేలాదిమంది గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

## చెంచు గిరిజన ఆశ్రమ వసతి గృహాలలో మెనూ పాటించండి

-విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవు

-జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు





ఆత్మకూరు జులై 5 వార్త సాక్ష్యం

చెంచు గిరిజన ఆశ్రమ వసతి గృహాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని బైర్లుటి గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఏర్పాటుచేసిన భోజన వసతులపై పరిశీలన చేశారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి వసతి గృహాలలో కచ్చితంగా మెనూ పాటించాలని మంచి నాణ్యమైన భోజనం కూరగాయలు వండి పెట్టాలని ప్రభుత్వం కోట్ల రూపాయలు వసతి గృహాలకు నిధులు విడుదల చేస్తుందని ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ప్రతి వార్డెన్ నిధులు దుర్వినియోగం చేయకుండా మెనూ ప్రకారం మంచి నాణ్యమైన భోజనం పెట్టాలని అన్నారు ఆదివారం కావడంతో వసతి గృహంలో విద్యార్థినిలకు చికెను కలర్ రైస్ గోంగూర చట్నీ ఉండగా గోంగూర చట్నీ లేకుండా వట్టి చికెన్ కలర్ రైస్ మాత్రమే చేశారని మండిపడ్డారు మెనూ పాటించకుండా నిర్లక్ష్యం చేశారని నాసిరకం భోజనాలు వడ్డించి పిల్లలు అస్వస్థతకు గురి అయితే క్షమించే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం



శ్రీశైలం జులై 5 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానంలో ఆదివారం రాత్రి స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన పరిధిలో చేపడతారు ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపిస్తారు. అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు చేస్తారు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే బుడ్డాకు జేఏసీ వినతి





ఆత్మకూరు జులై 5 వార్త సాక్ష్యం

ఏపీ జేఏసీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఆదివారం ఆత్మకూరు తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జేఏసీ చైర్మన్ ఎస్. సాజిద్ భాష, సెక్రటరీ జనరల్ ఎం. షేక్ ఉమ్మర్, ట్రెజరర్ ఎం. చంద్రశేఖర్ నాయకత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, ఆర్టీసీ ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. వినతిపత్రంలో వేతన సవరణ, సరెండర్ లీవుల బకాయిలు, నాలుగు విడతల డీఏలు, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు, సీపీఎస్ రద్దు తదితర 10 డిమాండ్లను ప్రస్తావించారు. కార్యక్రమం లో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషతో పాటు జేఏసీ నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

# తిమ్మనపల్లెలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





- గ్రామ ప్రజలకు సొంత నిధులతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి
- దిగవంత మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి జ్ఞాపకార్థంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

వెలుగోడు జులై 5 వార్త సాక్ష్యం


మండల పరిధిలోని ఆదివారం తిమ్మనపల్లె గ్రామంలో దివంగత మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి జ్ఞాపకార్థం సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామ టిడిపి నాయకులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం ఆర్వోప్లాంట్ ను ప్రారంభించి మహిళలకు మంచి శుద్ధ జలాలు అందించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఉద్దేశంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంత ప్రజలకు సొంత నిధులతో సేవలు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ప్రజాభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలతో గ్రామ ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటానని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మహిళలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శ్రీశైలం నియోజకవర్గం వైఎస్సార్సీపీకి మరో షాక్..!

-నేడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక
- 9వ మాజీ వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్

ఆత్మకూరు జులై 5 వార్త సాక్ష్యం



నేడుటీడీపీలో చేరనున్న మాజీ 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్.. 50 కుటుంబాలతో చేరుతున్నట్లు పట్టణంలో ఆదివారం చర్చనీయాంశంగా మారింది. శ్రీశైలం నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. వైఎస్సార్సీపీకి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకుడు సుల్తాన్ శ్రీశైలనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలోతెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సోమవారం సాయంత్రం టిడిపి పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. సుల్తాన్‌తో పాటు సుమారు 50 కుటుంబాలు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ఈ చేరికతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. సుల్తాన్ చేరికతో టీడీపీకి బలం చేకూరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నరు . అయితే, ఈ చేరికపై ఆత్మకూరు పట్టణంలో పలు వైసీపీ నాయకుల్లో టిడిపి పార్టీలో చేరేందుకు ఉత్సాహమైన వాతావరణం నెలకొంది

# కోదండ రామాలయంలో నూతన షెడ్డు నిర్మాణానికి 5, లక్షల50, వేల ఆర్థిక సహాకారం గోళ్ళరాజేష్





-పూర్ణకుంభంతో గోళ్ళ రాజేష్ కు ఘణ స్వాగతం
- భగవత్ సేవా సమాజ్ పాలక కమిటీ సభ్యులు
-కలియుగ వరదుడు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోని ప్రాంగణంలో
- గోళ్ళ రాజేష్ కు ఘణ సత్కారం
-గోళ్ళ రాజేష్ కు పవిత్ర మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించిన అర్చకులు
-స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రం పటము, శేష వస్త్రాలను గోళ్ళ రాజేష్ కు అందించారు

నంద్యాల జులై 5 వార్త సాక్ష్యం

పట్టణంలోని సంజీవ్ నగర్ లో వెలసిన శ్రీ కోదండ రామాలయం దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం, వాతావరణ మార్పులతో ఇబ్బంది కలగకుండా ఉండాలని మన ఓపెన్ గ్రౌండ్ కు నూతన శాశ్వత షెడ్డు నిర్మాణానికి తన వంతు సహాయంగా 5,50,000వేల రూపాయల ఆర్థిక సహకారాలు అందించారు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గోళ్ళ రాజేష్ కు దేవస్థాన శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలకమండలి కమిటీ సభ్యులు గోళ్ళ రాజేష్ కు పూర్ణకుంభంతో ఘణస్వాగతం పలికారు.వేద మంత్రోచ్చారణలతో శుభకరంగా అర్చక స్వాములు మేళాలతో దేవస్థాన ఆలయంలోనికి స్వాగతించారు.

**"భూమి పూజకు" విచ్చేసిన భూరి విరాళ దాత,**

ఆపద్బాంవుడిగా ప్రజలకు మేలు చేసే పలు కార్యక్రమాల రూపశిల్పి నంద్యాల వాసి ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ రాజేష్ శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలకవర్గ సభ్యుల హృదయపూర్వక ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా గణపతి ప్రార్థన నిర్వహించి షెడ్డు నిర్మానం చేపట్టనున్న సందర్భంగా భూమి పూజ పంచలోహ, నవరత్న సమర్పణలతో అర్చకులు మంత్రోచ్ఛారణలతో శుభకరంగా నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానం నందు ప్రతి శనివారం జరిగే



వినాయక, శ్రీ సుదర్శన, శ్రీ ధన్వంతరి హోమంలో గోళ్ళ రాజేష్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. అనంతరం కలియుగ వరదుడైన ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేష అర్చనలతో పాటు మహా మంగళ నీరాజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశేష భక్త జనసదోహం మద్యలో గోళ్ళ రాజేష్ ని దేవస్థాన పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూల మాల, స్వామి వారి శేష వస్త్రంతో పాటు కిరీట దారణను నిర్వహించి ఆ దేవదేవుని ఆశీస్సులు గోళ్ళ రాజేష్ కి ఎల్లవేళలా ఉండాలని పాలకవర్గం వారు ఆకాంక్షిస్తూ ఘనమైన సత్కారాన్ని ఏర్పాటు చేసి గోళ్ళ రాజేష్ పై ఉన్న వారి ప్రేమాభిమానాలను తెలిపారు.